# మద్యం మత్తులో అంబులెన్స్ డ్రైవింగ్



**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామ సమీపంలో ప్రతిమ కంపెనీకి చెందిన ప్రయివేటు అంబులెన్సు బోల్తా పడింది. ఇల్లంతకుంట మండల కేంద్రం నుండి ప్రతిమ క్యాంప్ కు వెళ్తుండగా ఘటన జరిగింది. మద్యం మత్తులో వాహనం నడపడం వల్లనే ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు. ఈ ప్రమాదంలో ఒకరు గాయపడగా, క్షతగాత్రున్ని 108 లో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 09 అక్టోబరు, 2024 | పేజీలు :8


# సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మ వేడుకలు ..



### కామారెడ్డి జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి:** బతుకమ్మ వేడుకలను మ ండల, జిల్లా కేంద్రాల్లో సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశమందిరంలో బతుకమ్మ వేడుకల నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. బతుకమ్మ వేడుకలను అధికారికంగా జిల్లాలో నిర్వహించాలని, మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, మహిళా సంఘాల సభ్యులను బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములు చేయాలని సూచించారు. చెరువులు కుంటలు తదితర నీటి ప్రాంతాల్లో గజ ఈతగాల్లను నియమించాలని, బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో శానిటైజేషన్, విద్యుత్తు లైట్ల ఏర్పాటు, షామియానాలు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్‌రావు, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, జిల్లా సంక్షేమాధికారి బావన్న, జిల్లా ప్రణాళిక అధికారి రాజారాం, డీపీఓ శ్రీనివాస్‌రావు, మున్సిపల్ కమిషనర్ సుజాత ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

### నిషేధిత 8600 కిలోల
# నల్ల బెల్లం పట్టివేత



**నిర్మల్ రూరల్ ప్రజాపక్షం :** అక్రమంగా నల్లబెల్లాన్ని దాచి ఉంచారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ ఇన్ఫోర్స్మెంట్ బృందం, నిర్మల్ జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం, నిర్మల్, బైంసా ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, ఖానాపూర్ మండలంలోని పెంబి గ్రామంలో గగులోత్ రాజేంద్రప్రసాద్ ఇంట్లో నాటు సారాకు వినియోగించే నిషేధిత 8600 కిలోల నల్ల బెల్లం, 780 కిలోల పటిక, 200 లీటర్ల బెల్లపు పానకం, ఆరు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ జిల్లా అధికారి రజాక్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న నల్ల బెల్లం, పటిక, నాటు సారా విలువ 5 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని అన్నారు.



# బతుకమ్మ సంబరాల్లో కలెక్టర్ అభిలాష





**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గ్రామీణభివృద్ధి సంస్థ,మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బతుకమ్మకు పూజ కార్యక్రమం నిర్వహించి బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆయా శాఖల మహిళా ఉద్యోగుల అందరితో కలిసి ఆట పాటలతో ఆడి పాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని ఇలాంటి బతుకమ్మ పండుగను కలెక్టర్ కు కొత్త శోభను తీసుకువచ్చారని అన్నారు.జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్ లు,డి.ఆర్.డి ఓ విజయలక్ష్మి,సీడీపీవో నాగమని,డ్వాక్ర గ్రూప్ మహిళలు,ఇతర శాఖల అధికారులు,అన్ని శాఖల,మహిళా అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు కృషి
### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి

**ప్రజా పక్షం /వేములవాడ :** తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు పై వారికీ పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతు కృషి చేస్తానని. ఈ అంశము ఇప్పటికే ప్రభుత్వం దృష్టిలో ఉందని ప్రతిపాదిత చట్టం త్వరలో వాస్తవరూపం దాల్చుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా యువ న్యాయవాదులకు 5 వేల రూపాయల గౌరవ వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. చాలా చోట్ల కోర్టులు అద్దె భవనాల్లో కొన సాగుతుందని కనీస మౌలిక సదుపాయాలు లేక న్యాయవాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని పక్క భవనం కోసం తాను కృషి చేస్తానని హామీఇచ్చారు.

## రేషన్ షాపుల కేటాయింపుల్లో అవకతవకలు

**ప్రజాపక్షం/మాక్లూర్:**రేషన్ సాపుల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని పేర్కొంటూ గొట్టుముక్కుల గ్రామానికి చెందిన మౌనిక ఆర్‌డివోకు మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో రేషన్ సాప్ స్థానికంగా ఉండే వాళ్ళకి ఇవ్వాల్సి ఉండగా మండలానికి చెందిన మరో గ్రామమైన వల్లభాపూర్ చెందిన చెట్టి గౌతమికి ఇచ్చారనిఫిర్యాదులోపేర్కొన్నారు.త మకు న్యాయంచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రధానమంత్రి యశ్వస్వి పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి యశస్వీ పథకం కింద ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9,10 తరగతుల విద్యార్థులకు 75 వేల రూపాయలు, ఇంటర్ విద్యార్థులకు 1 లక్షల 25 వేల రూపాయల చొప్పున ఉపకార వేతనం అందించడం జరుగుతుందని , 9/11వ తరగతిలో ఉన్న తరగతి పాఠశాలలో చదువుతున్న వారు కూడా అర్హులని తెలిపారు. అభ్యర్థులకు గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సి నిర్వమయించే యశస్వీ ప్రవేశ పరీక్ష 2023లో మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందని అర్హులైన వారు సంబంధిత వెబ్‌సైట్‌లో మీసేవా కేంద్రాలలో ఈనెల 31వ తేదీ లోగా సంప్రదించవచ్చని తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**ప్రజా పక్షం/ వేములవాడ :** వేములవాడ రాజరాజేశ్వర స్వామిని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ అభిషేక మండపంలో అర్చకులు ఆశీర్వచనం గావించి రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. వేములవాడకు విచ్చేసిన నరేందర్ రెడ్డి కి ఆలయ ఉద్యోగులు, అర్చకులు స్థానిక యువకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డా. బీ ఆర్ అంబెడ్కర్, తెలంగాణ తల్లికి నివాళులు అర్పించి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.

## అట్టహాసంగా పద్మశాలీ సంఘ ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్:**కాగజ్‌నగర్ లోని సంతోష్ పంక్షన్ హాల్‌లో కాగజ్‌నగర్ పట్టన పద్మశాలీ సేవా సంఘం నూతంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్షులు వేముల అంజయ్య, భీమారం అధ్యక్షులు గుడిమల్ల వెంకటేశం, పెద్ద ఎత్తున కుల బాంధవులు పాల్గొన్నారు. అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రదాన కార్యదర్శి కొంగ సంతప్ కుమార్ చే తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యవర్గ సభ్యులుగా గౌరవ అధ్యక్షులు బూర సమ్మయ్య, గడదాసు నారాయణ, చిలక రామస్వామి, ఉపాధ్యాక్షులుగా పుట్ట దత్తాత్రి, పడాల రాజయ్య, పొట్టబత్రిని సదానందం, వంగర రవికుమార్, కార్య నిర్వహణ అద్యక్షులుగా సామల విశ్వేశ్వర్‌రావు, గౌరవ సలహాలుగా గాదే వెంకటి, వడ్డేపల్లి రాజయ్య, గడదాసు శంకరయ్య, సహాయ కార్యదర్శులుగా దాసరి నారాయణ, వేముల వెంకటేష్, సంయుక్త కార్యదర్శిగా ఎక్కలదేవి వెంకట ర ఆములు, ఆడేటి రమేష్, ప్రచార కార్యదర్శిగా అన్నం గంగాధర్, కోడం గంగాధర్, దండే నరేష్, బొల్లు చంద్రమౌళి, కొంగ శ్రీనివాస్, వార్డ్ ఇంచార్జిగా సింగం శ్రీనివాస్, చిందం అశోక్, కొంగ వెంకటేశం,మహిళా ఇంచార్జిలుగా బింగి రమ్య శ్రీ, పర్ష వజ్రమ్మ, భోగ కమల, ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం బతుకమ్మ సంబరాలు మహిళా మండల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**కనకాపూర్ గ్రామంలో ఆరవ రోజు మహాలక్ష్మి అమ్మవారిగా దర్శనం ఇచ్చింది కొంగు బంగారంగా అమ్మవారు మొక్కులు తీర్చుకునేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు వస్తున్నారు.భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.అమ్మవారి ప్రత్యేకత ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనక దుర్గ దేవి అక్కడే ఉంది అయితే తెలంగాణల కనకాపూర్ గ్రామంలోనే ఉంది గ్రామస్తులు నియమనిష్టలతో ప్రతిరోజు మహిళలు మంగళ హారతులతో ప్రతి ఇంటి నుండి ఒక మంగళారతి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఒకప్పుడు కనకాపూర్ గ్రామానికి ఏమీ లేక విలవిల పోతున్న సమయంలో బ్రహ్మేశ్వర శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి స్వామీజీ కనకాపూర్ గ్రామస్తులంతా ఏకమై ఆలయాన్ని నిర్మంచారు.అప్పటి నుండి పంటలు బాగా పండి గ్రామస్తులంతా సుఖ సంతోషాలతో ఉన్నారు.ప్రతి ఏటా అమ్మవారి పుట్టినరోజు నవరాత్రులు ఘనంగా జరుపుకుంటారు.ప్రతి శుక్రవారం అమ్మవారి కి ప్రత్యేక పూజాలు నిర్వహిస్తారు నిజామాబాద్ జిల్లా మహరాష్ట్ర నుండి కాకుండా వివిధ గ్రామాల నుండి భక్తులు విచ్చేస్తారు.ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో చివరి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

## కనకదుర్గ మంటపం వద్ద కుంకుమ పూజలు



**ప్రజాపక్షం/చిగురుమామిడి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామ ం లో స్నేహ మిత్ర యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో శరన్ననవ రాత్రి మహోత్సవం సంధర్బంగా మంగళవారం కుంకుమ పూజ కా ర్యక్రమాన్ని పురోహితులు నాగయ్య శర్మ చేతుల మీదుగా వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మహిళలు కుంకుమ పూజ చేస్తే కలిగే లక్ష్మీ దేవి మహత్యాన్ని ప్రవచనాల ద్వారా అర్చకులు నాగయ్య శర్మ వివరించారు. అనంతరం భక్తులకు నక్క స్వరూప మల్లయ్య కుటుంబ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపివో రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగెల్లి వకుల లక్ష్మారెడ్డి, విగ్రహదాత నాగెల్లి కలవ్వ, చందబోయిన సంపత్ యాదవ్, స్నేహమిత్ర యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నక్క నాగరాజు, సుమంత్ రెడ్డి, గంజి శ్రీకాంత్, ఐరెడ్డి నరేందర్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎలగందుల రాజు, కిరణ్, నక్క రాజేందర్, నక్క ఓదెలు యాదవ్, హరీష్, హరికిషన్, శివ ప్రసాద్, చందబోయిన రేవంత్, హరీష్, సతీష్, రాజశేఖర్, ప్రశాంత్, అఖిల్, రాకేష్ యాదవ్, గంజి శివప్రసాద్, శ్రీకాంత్, నల్లాల లవన్, కిషన్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాన్ని వెంటనే చెల్లించాలి...



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:**మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి కార్మికులకు వేతనాలు ఇచ్చి,చెత్తను తీసే విధంగా కృషి చేయాలని కోరుతు నిర్మల్ మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్ కు తెలంగాణ ఏక్తా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.తెల్లవారు జామున నాలుగు గంటలకు లేచి నిర్మల్ పరిసరాలలో పరిశుభ్రం చేసి మన అందరిని వ్యాధులు రాకుండా కాపాడి సేవలు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీతాన్ని మూడు నెలలుగా నిలిపివేయడం అధికారుల అహంకారానికి ఇది నిదర్శనం అన్నారు.కార్మికులకు వేతనాన్ని తొందరగా ఇవ్వకపోతే తెలంగాణ ఏక్తా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపాల్ని ముట్టడి చేస్తామని అధ్యక్షుడు షేక్ ముజాహిద్ తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడుతూ నిర్మల్ పరిసరాల్లో దుర్గంద వాసన వస్తుంది వెంటనే వాసన రాకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని,కాల్వలను తొందరగా పరిశుభ్రపరచాలని కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరు పాటించాలి..



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:**ఖానాపూర్ మండలంలో మంగళవారం రోజున మస్కాపూర్,సూర్జపూర్ గ్రామాలలో ఎంపీడీఓ సునీత పర్యటించారు.ఈ సందర్భంగా ఎంపీడిఓ మాట్లాడుతూ మన చుట్టూ పక్కల ఉన్న పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాలలో ఎక్కడ పడితే అక్కడ చెత్తని వేయకూడదని,ఆయా గ్రామాల ప్రజలకు వివరించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా ఉండి పరిసరాల పరిరక్షణ కి పాటు పడాలని అన్నారు.పరిసరాల పరి శుభ్రతను బరువు అనుకోకుండా ఎవరికి వారు వ్యక్తి గతంగా తీసుకొని పరిసరాలాను గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలి.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎస్సి ఫలితాల్లో సత్తా చాటిన యువకుడు



**ప్రజాపక్షం/గంభీరావుపేట;**రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లా 5వ ర్యాంక్ తో స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ ఉద్యోగం సాధించిన. గంభీరావుపేట మండలం గజసింగారం గ్రామంకి చెందిన ( గంగ పుత్ర) కాపరవేని నవీన్ కుమార్. మనెమ్మ నారాయణలకు ఏకైక కుమారుడు.తాను మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు అభినందనలతో హర్షం వ్యక్తం చేస్తునారు

## నూతన ఎస్ఐకి సన్మానం



**ప్రజాపక్షం/ఖానాపూర్ ;**ఎస్సైని సన్మానించిన ఖానాపూర్ మండల మాలమహానాడు నాయకులు ఖానాపూర్ పోలీస్ స్టేషన్ కి బదిలీపై వచ్చిన నూతన ఎస్సై జి.రాహుల్ ను మాల మహానాడు నిర్మల్ జిల్లా నాయకులు శాలువాతో సత్కారించడం జరిగింది.శాంతి భద్రతలను కాపాడాలని,ప్రతి ఒకరితో సంఖ్యతగా ఉండాలని అన్నారు.ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక చర్యలకు ఎవరు పాల్పడిన తన దృష్టికి తెచ్చి సమస్య పరిష్కారానికి పాటుపడాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మన మహానాడు జిల్లా నాయకులు దాసరి రాజన్న,నేతశ్యాంకుమార్,ద్యావతిరాజేశ్వర్‌మేదరి రాజేశ్వర్,దాసరి రాజేశ్వర్,మద్దెల రాజేశ్వర్,దేవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆట - పాట

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :**0సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆట పాట కార్యక్రమాలు అత్యంత ఘనంగా ఈనెల 10వ తేదీ గురువారం రోజున కృష్ణ కాలనీలోని శాంతి స్టేడియంలో నిర్వహించబడతాయని డిజిఎం పర్సనల్ పి. అరవిందరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా పరిసర ప్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తమ బతుకమ్మలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## ఆయుధ పూజ నిర్వహించిన కార్పొరేషన్ చైర్మన్

**ప్రజాపక్షం/బాన్సువాడ :**హైదరాబాదులోని చింతల్ ఆగ్రో వర్క్‌షాప్‌లో నిర్వహించిన ఆయుధ పూజలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆయుధాలను పూజించడం మన సంస్కృతి అని, ఆగ్రో సంస్థను లాభాల బాటలో తెచ్చేందుకు కృషి చేసేందుకు దేవుని కృప ఉండాలని ప్రార్థించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్, ఆగ్రో వర్క్‌షాప్ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర కార్యవర్గంలో పలువురికి చోటు..

**ప్రజాపక్షం/లోకేశ్వర:**రాబాదులో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో లోకేశ్వరం మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులకు పిఆర్టియురాష్ట్ర కమిటీలో చోటు లభించింది.అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎస్.మల్కాగౌడ్,బి.సురేష్‌రావు,పి.సదానందం,బర్ల చిన్నయ్య, ఎస్, శ్రీధర్ రెడ్డి, ఆ ర్.కిరణ్ కుమార్,కె.సంజీవ్,రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా ఎస్.దేవేందర్,ఎస్.దేవేందర్ రె డ్డి,ఆర్.నారాయణ,లాలు గంగాధర్ ఎన్నికైనట్లు పిఆర్టియు మండల అధ్యక్షుడు కే. రాజేందర్,ప్రధాన కార్యదర్శి జె.రాజా రాం మండల బాధ్యులు ఏం.మురళీధర్ ప్రతికా ప్రకటనలో తెలియజేశారు.

## జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఆయుధపూజ

**ప్రజాపక్షం/రామగిరి:** మంథని జెఎన్టియు హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఆయుధపూజ నిర్వహించారు. దసరా సెలవులకు ముందు ప్రతి ఏటా ఆయుధ పూజ నిర్వహిస్తారు. సరస్వతి మాత విగ్రహానికి వేదమంత్రోత్సవముల మధ్య వెండి కిరీటాన్ని ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి బహుకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించారు. కళాశాలలోని అన్ని కార్యాలయాలు ల్యాబ్ లో అర్చకులు విజయసారథి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కళాశాల యజమాన్యం ఉద్యోగులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఇ సతీష్, ఆఫీస్ సూపరింటేండ్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, పరిపాలన అధికారి సు మన్, అధ్యాపకులు , హౌట్ సోర్సింగ్, సెక్యూరిటీ ,హౌస్ కీపింగ్ సిబ్బంది పాల్గొన్నా రు.

## వెల్మల్ డైరెక్టర్ ఆత్మహత్య

**ప్రజాపక్షం/నందిపేట్ :**నందిపేట్ మండలంలోని అయిలాపూర్ ప్రాథమిక సహకార సంఘంలో వెల్మల్ నుండి డైరెక్టర్‌గా ఉన్న గాధారి రాజలింగం మృతి చెందాడు. కుటుంబ కలహాల వల్ల ఈనెల 5న పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడడంతో వెంటనే కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించారని పోలీసులు తెలిపారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్టు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదుచేసిదర్యాప్తు జరుపుతున్నారు.

## దారి తొలగించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలి



**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండలంలోని ఆరకండ్ల వాగు పక్కన ఉన్న పొలాలకు వెళ్లే దారిని తొలగించి దారిని ద్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులను బాధిత రైతులు కోరారు. ఈ సంధర్బంగా బాధిత రైతులు మాట్లాడుతూ వాగు పక్క నుంచి పొలాలకు వెళ్లడానికి వేసిన పైపును కొందరు వ్యక్తులు కక్షపూరితంగా తొలగించారని ఆరోపించారు. వాగు నుంచి కొంతమంది ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని అన్నారు. ఇసుక తరలింపు కాగానే దారికున్న పైపును తీసి దారిని ద్వంసం చేశారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వందల ట్రిప్పుల్లో ఇసుక వాగు నుంచి తరలిపోతుంటే గ్రామస్థాయి అధికారులు చోద్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక తరలిపోతే పట్టించుకునే బాధ్యత గ్రామస్థాయి అధికారికి ఉండదా? అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని దారిని మరమ్మత్తు చేసి ఇసుక రవాణా నిలిపివేయాలని కోరారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

### - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**మండలంలోని పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ జూలపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,ప్రజావాణి, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులు, ప్రజా పాలన కింద హైదరాబాద్ నుంచి వచ్చే దరఖాస్తులు ప్రాధాన్యత కల్పిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని బస్టాండు ఆవరణంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో సురేష్ ఆధ్వర్యంలో చేపడుతున్న సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు మాట్లాడుతూ బతుకమ్మ ఏర్పాట్లకు సంబంధించిన స్థలానికి మొరం అవసరం ఉందని ఇక్కడి విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి కాంగ్రెస్ నాయకులు తీసుకువెళ్లడం జరిగిందని దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సురేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. బస్టాండ్ ఆవరణ ప్రాంగణం గతంలో కురిసిన వర్షాలకు మట్టి కొట్టకపోవడంతో గుంతలు గుంతలుగా ఉండడంతో గుంతలు పడ్డ చోట్లలో ట్రాక్టర్ల ద్వారా మొరం తెప్పించి గుంతలు పూడ్చడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,ఓడేడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి, బోయిని రాజనర్సు,మారేడుగొండ రాజయ్య,రత్న నాగరాజు,ఇరిగేషి రవీందర్ రావు, ఎండి మహమ్మద్ హుస్సేన్, తో పాటుకాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/బోథ్ :**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం బోథ్ మండలంలో పర్యటించారు.ఇందులో భాగంగా మండల కేంద్రం లోని దుర్గాదేవి మండపాన్ని ఎమ్మెల్యే దర్శించుకున్నారు.ఈ సందర్బంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి దుర్గా కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ భక్తి శ్రద్ధలతో 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు నైవేద్యాలు సమర్పించడం ఆధ్యాత్మికంగా ఎంతో మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో పండితులు పండరి శర్మ, రమేష్ శర్మ లు ఎమ్మెల్యే కు వేద ఆశీర్వచనం చేశారు. ఇదిలావుంటే కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జి ఆడే గజేందర్ కూడా బోథ్ లో దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు.

## జీవన గమనాన్ని తెలిపేది : భగవద్గీత



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**మనుషుల జీవన విధానాన్ని గమనాన్ని తెలిపేది భగవద్గీత అని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్‌గౌ అన్నారు. మంగళవారం శ్రీతుల్జా భవానీ మాతా మందిరంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు పొలాస సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుబేదార్‌తో కలిసి జగన్‌ను శాలువతో సత్కరించి, భగవద్గీతను బహుకరించిన అనంతరం జగన్ మాట్లాడారు. గీతను అర్జునుడికి కాక సమస్త మానవాళికి శ్రీకృష్ణ పరమాత్ముడు బోధించి అందించిన మహోపదేశమని తెలిపారు. మానవ జననం, మరణం మధ్య మనుషులు జీవించే జీవన గమనం సమాజానికి ఆధ్యాత్మికతను నేర్పిందన్నారు. ధర్మం, న్యాయం సమపాళ్లలో ఉంటేనే మానవ సమాజ ఉన్నతి కొనసాగుతుందని గీతసారంలో విశిష్టత అన్నారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు నరేష్‌రెడ్డి, బలరాం, ప్రమోద్, న్యాయవాదులు పిల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటాం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను స్వంతింటి వారిలా కడుపులో పెట్టుకుని చూసుకుంటామని ఆపదలో బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందన్నారు.మాజీ జడ్పీటీసీ చీటిలక్ష్మ ణ్‌రావు అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రమాదశవాత్తు మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త మరణించడంతో ఆయనకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ బీమా పథకం వారి కుటుంబానికి తోడ్పాటు అందించిందన్నారు.మండల కేంద్రానకి చెందిన సందుపట్ల లక్ష్మారెడ్డి,మిర్యాల్‌కార్ సాయి నలుగురు లబ్దిదారులకు రెండు లక్షల చొప్పున కేసీఆర్ ప్రమాదబీమా చెక్కులను చీటిలక్ష్మ ణ్‌రావు చేతుల మీదుగా అందచేశారు,కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ గుండా రపు కృష్ణారెడ్డి,జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, వర్సకృష్ణహరి, నర్సి ంహారెడ్డి,వీర్నపల్లినాయకులు ఎడ్ల సందీప్,పందిర్ల పర్శరాములు,రాజిరెడ్డి,సిరికొండనాగరాజు,పిల్లికిషన్, చంద్ర య్య,రాములు,యొయినొద్దిన్, ఎల్ల య్య సురే ష్, భాస్కర్, ఎల్లయ్య, రామస్వామి ,ఎల్లం తదతరులు న్నారు.

## ఎంఎల్‌ఏచే సిఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/బోథ్;**బోథ్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గం లోని ఆయా మండలాలకు చెందిన 43 మందికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ 12 లక్షల 57 వేల రూపాయల విలువ గల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలు ఎలాంటి సమస్యతోనైనా అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకున్న బిల్లులను తమ దగ్గరికి తీసుకువస్తే ప్రభుత్వం నుంచి సిఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తామని అన్నారు.

## కచ్చితమైన సైజుతో నాణ్యతగల చేప పిల్లలకే అనుమతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**పంపిణీ దారుల నుంచి కచ్చితమైన సైజు ఉన్న నాణ్యత గల చేప పిల్లలను లెక్కించిన సంతృప్తి చెందిన తరువాతనే చెరువులలో విడుదల చేసుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల వారికి సూచించారు. కరీంనగర్ జిల్లాలో గల 189 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ కమిటీ సభ్యులకు , సంఘ సభ్యులకు గాను జిల్లాలోని 1023 చెరువులు, కుంటలు, జలాశయాలలో వంద శాతం సబ్సిడీపై 202425 సంవ్సరానికి మత్స్యశాఖ ద్వారా ఉచిత చేప పిల్లలు విడుదల చేయబడుతున్నవని తెలిపారు. ఈ మేరకు పారదర్శకంగా నిర్వహించేందుకు గాను ఉన్నతాధికారులు సీడ్ స్టాకింగ్ కమిటీలను వివిధ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసి కలెక్టర్ ద్వారా విధివిధానాలను తెలియపరుస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కమిటీ సభ్యులైన ఎంపిడివో, ఎంఏవో, ఏఈవో, కార్యదర్శులు, సంఘాల అధ్యక్షులు బాధ్యత వహించి కలెక్టర్ ఆదేశాలను పాటించాలని పేర్కొన్నారు.

## ఆది వరాహస్వామి హుండీ ఆదాయం 7,29,879. రూపాయలు



**ప్రజాపక్షం/రామగిరి :**పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ ఆది వరహాస్వామి ఆలయ హుండీ ఆదాయం 7,29,879 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో కాంత రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణమండపంలో హుండీ లెక్కింపును జరిపారు. గత మూడు నెలలకు హుండీ లెక్కింపు నిర్వహించడం జరుగుతుంది. ఈ లెక్కింపులో తహసిల్దార్ వాసంతి, ఆలయ ప్రధానాచార్యులు కలకుంట్ల వరప్రసాద్ పరిశీలకులు శ్రీనివాస్, సిబ్బంది కల్వల సంతు, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ కు ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/లక్ష్మ ణ్‌చందా:**శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామంలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసి మంగళవారం బోనాల పండుగ నిర్వహించారు.మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారి దర్శనానికి తరలివచ్చి బోనాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం బోనాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన మైనార్టీ నాయకులు



ప్రజాపక్షం/ఖానాపూర్ :నిర్మల్ జిల్లా ఖానాపూర్ కు బదిలీపై వచ్చిన ఎస్సై రాహుల్ గాయక్వడ్ ఖానాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు,సీనియర్ నాయకులు యమ్.డి జహీర్ అహెమడ్,మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు శౌకత్ పాషా,ఘనంగా సన్మానించా రు.ఇట్టి కార్యక్రమంలోజర్నలిస్ట్ఎండి ఇద్రిస్, నాయకలు షేఖ్ ముశీర్,షేఖ్ జి యా,ఎండి అమెర్ తదితరులు శాలువా క ప్పి పుల మాల వేసి స్వీట్ తినిపించిన నా యకులు మాట్లాడుతూ నూతన సబ్ ఇ న్స్పెక్టర్ ఖానాపూర్ పట్టణానికి శాంతి భ ద్రత విషయంలో అందరినీ కలుపుకొని మ ంచి సేవ అందించాలని కోరుకుంటున్నమన్నారు.

## హెచ్‌పి గ్యాస్‌లో దసరా సంబరాలు

ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీలో దసరా ధమాకా ఆఫర్స్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మహమ్మద్ ఖుర్షిద్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హెచ్‌పి గ్యాస్ దసరా కానుక ఫెస్టివల్ (పండుగ) సంబరాలలో భాగంగా గ్యాస్ సామాగ్రిని కొనుగోలు చేయడం ద్వారా లక్కీ డ్రా నిర్వహిస్తున్నామని అన్నారు. లక్కీ డ్రాలో ముఖ్యంగా ఒక కార్, 5 బైక్లు, 10 ఎల్ఇడి టివిలు, 50 మిక్సర్ గ్రైండర్లు, 50 బ్లూటూత్ స్పీకర్లు, 10 రిఫ్రిజిరేటర్లు, అప్రాన్, 10 గ్రాముల సిల్వర్ కాయిన్ ఉన్నాయని ఈ లక్కీ డ్రా హెచ్‌పి గ్యాస్ సామాగ్రి కొనుగోలు చేయడం, పాత గ్యాస్ సామాగ్రిని ఎక్స్చేంజ్ చేయం వల్ల బంపర్ ఆఫర్‌లో భాగంగా కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డెలవరీబాయ్,వినియోగదారులుపాల్గొన్నారు.

## ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



ప్రజాపక్షం/లోకేశ్వరం:ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఏకగ్రీవ ఎన్నిక మంగళవారం రోజున లోకేశ్వరం మండల కేంద్రంలో గౌరవ అధ్యక్షుడు దండే రమేష్(మొహల),అధ్యక్షుడు ఎం.ఆంజనేయులు(ధర్మోరా),ఉపాధ్యక్షుడు.ఎం.రాజు,(పిప్రి)ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్(బామ్ని) ప్రధాన కార్యదర్శి జి.చంద్రశేఖర్(పుష్పూర్),కార్యదర్శి బి ఎర్రన్నకోశాధికారి జి.గంగాధర్(జోహార్ పూర్) ,గౌరవ సలహాదారులు.హర్ష, ముత్యం, మీడియాకన్వీనర్లుపి.మధుకర్,దేవల్లరాజే ందర్,సభ్యులు మగిడి గంగన్న ,ఆ ర్. రణధీర్,బ్యాగరి లక్ష్మన్‌లనుమండలకమిటీసభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్ని తెలియజేశారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

-6.5 కేజీల బంగారం అభరణాలతో అమ్మవారికి అలంకరణ

-ఉత్తర తెలంగాణలోని మొదటిసారి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి ;ఉత్తర తెలంగాణలోనే నిజామాబాద్‌లోనే మొదటిసారి6.5 కిలోల బంగారు అభరణాలతో అమ్మవారిని అలంకరణ చేయటం గొప్ప విషయమని ఆలయ అధ్యక్షులు పెండాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం 52 వార్షికోత్సవం సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశామని ఆలయంలో దుర్గామాతను మహాలక్ష్మి అలంకరణలో పూజలు నిర్వహించి మహిళలతో సామూహిక కుంకుమార్చన అన్నప్రసాద వితరణ చేశామన్నారు. ఆలయంలో మొదటిరోజు కమలం పువ్వులతో, రెండవ రోజు పండ్లతోని, మూడవ రోజు వెండి పట్టిలతో, నాల్గవ రోజు 25 లక్షలు కరెన్సీ నోట్లతో, ఐదవ రోజు బంగారు అభరణాలతో అలంకరించామని, ఆరవ రోజు డ్రై ఫ్రూట్స్‌తో అలంకరణ చేయనున్నామన్నారు.

ప్రతిరోజు విశేష కార్యక్రమాలుంటాయని, 50 సంవత్సరాలుగా వివాహం పూర్తి చేసుకున్న దంపతులను శ్రీ చక్ర హోమం జరిపించటం జరిగిందన్నారు.కా ర్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు దొంతుల కాశీ విశ్వనాథం, కార్యదర్శి పాల్దా రవి కుమార్, కోశాధికారి రాఘవేంద్ర, కన్వీనర్ పోకల శ్రీనివాస్, బంగారు అభరణాల కన్వీనర్ పెద్ది రాజేందర్, బాలశేఖర్, కోల్లూరి సంతోష్, బెజవాడ నరేందర్, మామిడి శేఖర్, కొండ దేవరాజ్, ములుగు సతీష్, కొండ నరేందర్, పార్శి ఆత్మరావు, సంతోష్, బొంపల్లి రాజేందర్, బోపల్లి రాజు, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమే


ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :విద్యుత్ అంతరాయానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సోమవారం ఏర్పడిన విద్యుత్ అంతరాయం ధర్పల్లి మండల కేంద్రంలో సాయంత్రం వరకు రాకపోవడానికి మండల ప్రజలు, వ్యాపారస్తులు ఇబ్బందులు పడ్డారని, ఇలా ప్రజలు ఇబ్బందులు పడటానికి గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనే వైఫల్యానికి కారణమన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికీ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సమస్య పట్ల అవగాహన లేక స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, ఈ విద్యుత్ సమస్యకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని స్థానిక నాయకులు బురద జల్లుతున్నారన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమస్యను ముందుగా పసిగట్టి 132 కెవి సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయించారన్నారు.

అంతేగాకుండా ధర్పల్లిలో ఏ చిన్న సమ స్య వచ్చిన ఎలాసి తీసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఈ స మస్యను నివారించటానికి గ్రామాన్ని 6 క్లస్టర్లుగా విభజించి ఎవిసి స్విచ్‌లు, బ్రేకర్లు ఏర్పాటు చేయటా నికి మంజూరు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాసి లే ని సబ్‌స్టేషన్‌ను చూస్తామని, వివిధ గ్రామాలలోని లోవో ల్టేజీ సమస్యను నివారించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ఎంఎల్ఏ

ప్రజాపక్షం/గంగాధర:గంగాధర మండలం మధుర నగర్, గంగాధర గ్రామాలలో మంగళవారం బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. తెలంగాణలో అత్యంత ఘనంగా జరుపుకునే ఆడబిడ్డల ఆత్మగౌరం చాటే పూల వేడుక బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే అన్నారు. మధుర నగర్‌లో బతుకమ్మ ఘాట్ పనులను త్వరలోనే చేపడతామని ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, గంగాధర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైర్మన్, జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,గంగాధర పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మాజీ జడ్పిటిసి సత్తు కనకయ్య, దాతు అంజి, మండల ప్రధాన కార్యదర్శి



శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చన్న, గంగాధర సుదర్శన్, మాజీ సర్పంచ్ రోమాల రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూరుగు గంగన్న, పడాల రాజన్న, వొడ్నాల వంశీకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించే వారి ఇంట్లో నార్కోటిక్ డాగ్ ద్వారా తనిఖీలు

ప్రజాపక్షం/ బెల్లంపల్లి :బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి నిర్మూలనే ప్రధాన లక్ష్యంతో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ గంజాయి సేవించే వారి ఇండ్లలో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చిన్న వయసులో చెడు వ్యసనాలకు గంజాయి క ఇ బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారన్నారు. గంజాయికి అలవాటు పడి ఆర్థికంగా శారీరకంగా అనారోగ్యం పాలవుతున్నారని , కొంత మంది యువత విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని సులభంగా డబ్బులు సంపాదించాలని చెడు ఆలోచనలతో పక్క రాష్ట్రాల నుండి గంజాయి తీసుకువచ్చి విక్రయాలకు



పాల్పడుతున్నారని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే గంజాయి సేవించే వారిపై చర్యలు తప్పవని ఎవరైనా గంజాయి విక్రయం చేస్తున్నట్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

ప్రజాపక్షం/బోధన్:బతుకమ్మ పండగను పురస్కరించుకొని బోధన్ ఆర్టీసీ బస్‌డిపోలో మంగళవారం డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. మహిళా కండక్టర్లు, మహిళా అధికారులు బతుకమ్మలను అందంగా అలంకరించారు. బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. అనంతరం డిపో ఆవరణలో బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలు బతుకమ్మ ఆడుతూ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో



ఎంఎఫ్ శ్రావణ్, సీఐ జానబాయి, ఎస్టీఐ లక్ష్మణ్, ఏడీసీ బీఏ రాణి, వెల్ఫేర్ బోర్డ్ మెంబర్లు, మహిళా కండక్టర్లు, మహిళా అధికారులు పాల్గొన్నారు.

## సిఎం చేతుల మీదుగా నియామకపత్రాల అందజేత

ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి: డీఎస్సీ 2024 లో ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో నియామకపత్రాలు అందజేస్తారని కామారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.రాజు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఈ నియామకపత్రాల అందజేత కార్యక్రమం ఉంటుందని, కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్‌కు 9 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కామారెడ్డి డిగ్రీ, కర్షక్ బీఎడ్ కాలేజీలలో ఉదయం 8 గం.ల వరకు ఉండాలని, విద్యాశాఖ తరపున ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి హైదరాబాద్‌కు అభ్యర్థులను తరలిస్తామని తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులు ఉదయాన్నే 9 గం.ల లోపు సూచించిన రెండు కాలేజీల వద్దకు చేరుకోవాలని కోరారు.

## సింగరేణి ఆధ్వర్యంలో బతుకమ్మ



ప్రజాపక్షం/ తాండూర్ :గోలేటి ఏరియా పరిధిలోని మాదరం టౌన్‌షిప్ లోని కోదండ రామాలయ ప్రాంగణంలో ఈనెల 10వ తేదీ గురువారం రోజున సింగరేణి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలును నిర్వహించడం జరుగుతుందని ఎస్ఓటు జిఎం రాయమల్లు, పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతిలు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్‌షిప్ లోని మహిళలందరూ ఈ సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని అదే విధంగా బతుకమ్మలను అందంగా అలంకరించిన వారికి సింగరేణి యాజమాన్యం తరపున బహుమతులను అదజేయడం జరుగుతుందని తెలిపారు. వీరితో పాటు గుర్తింపు సంగం ఏఐటియూసి ఏరియా ఉపాధ్యక్షులు బయ్య మొగిలి, సెంటర్ కమిటీ మెంబర్ మందనపు రామారావు, సివిల్ డిపార్ట్మెంట్ అధికారి శ్రీనివాసులు ఉన్నారు.

## దుర్గాదేవి మంటపం వద్ద చండీ హోమం



ప్రజాపక్షం/మోర్తాడ్:మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామంలో దుర్గా శరనవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం దుర్గాదేవి మండపం వద్ద పురోహితులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. అలాగే సామూహిక కుంకుమార్చన జరిపించారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దుర్గామాతను వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలోమండపనిర్వహకులు,భక్తులుపాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

ప్రజాపక్షం/మోర్తాడ్:మోర్తాడ్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మంగళవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో షీ టీం సైబర్ నేరాలు, మోసాలపై పోలీసులు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంరక్షణ కోరకు షీ టీమ్‌ను అమలు చేస్తుందన్నారు. మహిళలను ఎవరైనా పోకిరీలు వేధిస్తే వెంటనే షీ టీమ్‌కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు సకాలంలో వచ్చి వారిని రక్షిస్తారన్నారు. సైబర్ నేరాగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శంకర్, శ్రీనివాస్, ముదిరాజ్ కంట్రోలర్ గణేష్, ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంపై నిరంతరం పోరాటం చేస్తాం

## శాతవాహన జెఎసి చైర్మన్ చెన్నమల్ల చైతన్య



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :**నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నింతరం పోరాటం చేస్తామని శాతావాహన జెఎసి చైర్మన్ చెన్నమల్ల చైతన్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎంఎల్సి ఎన్నికలలో ఓటర్ నమోదు చేసుకోవాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఉమ్మడి (ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్) జిల్లాల పట్టభద్రుల ఎన్నిక కోసం డిగ్రీ పూర్తి చేసిన ప్రతీ ఒక్కరూ తమ పేరును నమోదు చేసుకోవాలని, రాబోయే ఎంఎల్ఎసి ఎన్నికల్లో విద్యావంతులైన పట్టభద్రులు, విద్యార్థి, నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన పోరాట యోధుడు సర్దార్ రవీందర్ సింగ్ మద్దతు తెలిపే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారీటితో గెలిపించాలని కోరారు. ఆసిఫాబాద్ గడ్డా పోరాటాల అడ్డయని ఈ ప్రాంతంలో ఉన్న వారందరూ చైతన్య వంతులు, యువకులే ఉన్నారని, ఈ నేపథ్యంలో అడ్డదారుల్లో అక్రమ డబ్బు సంపాదించి ఓట్లను ప్రలోభ పెట్టే వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం సమాజానికి మంచిది కాదని అన్నారు. నవంబర్ 6వ తేదీ వరకు అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పట్టణంలోని వివిధ కళాశాలల నుండి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్తులు తమ పేర్లను నమోదు చేసుకోవాలంన్నారు. ఈ కార్యక్రమంలో సూరరామ్ యాదవ్, నైతం మహేష్, బోడ కుంట రమేష్, కన్నం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న కటారి...



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి మండల కేంద్రంలో విజయదుర్గ, నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మంగళవారం మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో ఉత్సవ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదం, శేష వస్త్రం అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.తదుపరి విజయదుర్గ సేవాసమితి కి 5016 రూపాయలు, నవదుర్గ సేవాసమితికి 5016 రూపాయలు అమ్మవారికి చందా అందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# వాహనదారులు నిబంధనలు పాటించాలి



**ప్రజాపక్షం/ఎడపల్లి:**వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి అన్నారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబుమాట్లాడుతూ..నిబంధనలు పాటించని 18 వాహనాలపై జరిమానాలు విధించామన్నారు. ఈ తనిఖీల్లో ఎస్సై వంశీకృష్ణ రెడ్డి, ట్రైనీ ఎస్సై సుశ్మిత, మోటర్ వెహికిల్స్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి అడుగులు వేస్తున్నా

## -అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**ఇందూరు నగర అభివృద్ధికి అడుగులు వేస్తున్నానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం 36వ డివిజన్, 43వ డివిజన్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ దండు నీతూకిరణ్ పాల్గొని భూమిపూజ చేసి మాట్లాడారు. మున్సిపల్ జనరల్ ఫండ్‌తో నగరంలోని కంఠేశ్వర్ బ్యాంకు కాలనీలో 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూ జచేశామని, 36వ డివిజన్ రావోజీ సంఘం స్కూల్ వద్ద, 43వ డివిజన్ సభాష్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామన్నారు జనరల్ ఫండ్ కింద ప్రతి డివిజన్‌కు రూ. 10 లక్షలు మంజూరయ్యాయన్నారు.నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు డివిజన్‌కు మరో 10 లక్షలు విడుదల చేయాలని మున్సిపల్ కమీషనర్‌కు ప్రభుత్వానికి సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మాస్టర్ శంకర్, గోపిడి స్రవంతిరెడ్డి, మున్సిపల్ అధికారులు సిబ్బంది స్థానిక బీజేపీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చిన్నయ్య,

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**పిఆర్టియు 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు హైదరాబాదులో నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో నీ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చిన్నయ్యలు పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పి ఆర్ టి యు మండల అధ్యక్షులు జంగిలి అశోక్, ప్రధాన కార్యదర్శి ఉలిసే సత్యం తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన రోజు నుండి 2026 వరకు కొనసాగనున్నట్లు జంగిలి అశోక్, ఉలిసే వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కాగా వీరి ఎన్నిక పట్ల మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# మత్స్యకార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/ఎడపల్లి;**మత్స్యకార్మికుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో అశోక్ సాగర్ చెరువులో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మత్స్య కార్మికుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధితో పాటు ఉపాధి కల్పన మెరుగు పర్చడానికి నాణ్యమైన చేప పిల్లల పెంపకం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మత్స్యకారుల కోసం వందశాతం రాయితీపై చెరువులు, కుంటలు, రిజర్వాయర్‌లలో చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకార సహకార సంఘం సభ్యులు దగ్గరుండి అధికారుల సమాక్షంలో చేప పిల్లల సైజు నాణ్యతను పరిశీలించి చెరువులలో విడుదల చేసుకోవాలని మత్స్య కార్మికులకు సూచించారు. అశోక్ సాగర్ చెరువులో 57,300 చేప పిల్లలు విడుదల చేయగా, అందులో బొచ్చ 22,920, రోహురకం 28,650, బంగారు తీగ 5730 రకాలు ఉన్నాయని తెలిఆరు. 202425 సంవత్సరానికి గాను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులో రెండు కోట్ల 27లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహర్ బిన్ హుందన్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ అరికెలా నర్సారెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధికారి ఆంజనేయ స్వామి, నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించిన ఎంఎల్ఎ

**ప్రజాపక్షం/చొప్పదండి;**పట్టణంలోని బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం పరిశీలించారు. పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ పండుగనుఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులనుఆదేశించారు. అనంతరం పాత హనుమాన్ దేవాలయం దగ్గ ర బోర్ వేయడానికి భూమి పూజ చేసి ప ట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసి హై మాస్ట్ లైట్లు ప్రారంభించారు. కాంగ్రెస్ నేతలు, అధికారులు ,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:**ఖానాపూర్ మండలంలోని సత్తాన్ పల్లి,గోసంపల్లి గ్రామాలలో పర్యటించారు.ఎంపీవో రత్నాకర్ రావు,ఈ సందర్భంగా అయన మాట్లాడాతు ఇంటి పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.డ్రైడే సత్తన్ పల్లి,గోసంపల్లి గ్రామ లలో మంగళవారం రోజున ఆయా గ్రామపంచాయతీ అవరణలలో నిర్వహించిన డ్రైడే లో పాల్గొన్నారు.ఇళ్లు,వార్డు పరిసరాలను తిరుగుతూ కొబ్బరి భోండలలో నీరు నిలవతో డెంగ్యూ,టైపాయిడ్ విషజ్వరాలు ప్రభాలకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.పరిసరాల పరిశుభ్రతాను బరువు అనుకోకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాతి కార్యదర్శిలు,అంగన్వాడీ టీచర్,ఆశా వర్కర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**ప్రజాపక్షం /ఎండపల్లి :**బతుకమ్మ ఉత్సవాలు,సంబరాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరీ లక్ష్మ ణ్ కుమార్ అన్నారు, ఎండపల్లి మండలం రాజారాంపల్లె లోని స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అధికారులతో బతుకమ్మ సంబరాలపైన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి, మండల స్థాయి తహసీల్దార్ లు,ఎంపీడీవోలు, పంచాయితీ కార్యదర్శిలతో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ పైన వారు మాట్లాడుతు, తగు సూచనలు చేశారు,బతుకమ్మ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని,బతుకమ్మ ఉత్సవాల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ,మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని,బతుకమ్మ ఘాట్ల వద్ద లైటింగ్,మంచినీటి సదుపాయం, తాత్కాలిక మరుగుదొడ్ల వంటి ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఈ సందర్భంగా తెలిపారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డిఓ అధికారి రఘువరన్ , నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధి అధికారులు, ప్రత్యేక అధికారులు,నియోజకవర్గం లోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు,

# అమ్మవారికి కుంకుమార్చన

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం;**నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆరవ రోజులో భాగంగా మంగళవారం పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ వద్ద ఉన్న అమ్మవార్ల మండపాల వద్ద దుర్గా కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో అర్చకులు రవీందర్ శర్మ, నవీనాచార్యులు సామూహిక కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు అమ్మవారికి నిర్వహించిన సామూహిక కుంకుమార్చన పూజలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యను పరిష్కరించిన కేంద్ర మంత్రి బండి

**ప్రజాపక్షం/కొత్తపలి:**ఆయకట్టు రైతుల ఇబ్బందులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తొలగించారు. కరీంనగర్ రూరల్ మండలంలోని ఎస్సారెస్పీ డి94 కాలువ వ్యర్థాలకు , పిచ్చిమొక్కలతో నిండిపోయింది. దీంతో తమ పంట పొలాలకు నీరందడం లేదని స్థానిక రైతులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. దీంతో స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన స్వంత ఖర్చులతో జేసిబిని పెట్టి ఎస్సారెస్పీ కాలువలో పూడిక తీత పనులను చేయించారు. మల్కాపూర్ నుంచి రేకుర్తి, సీతారాంపూర్, ఆరెపల్లి, తీగలగుట్టపల్లి మీదుగా డి94 కాలువ 5 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాడిశెట్టి సంతోష్ కుమార్, పాదం శివరాజ్, అనుముల మహేందర్ తదితరులు దగ్గరుండి పనులను చేయించారు. దీంతో రైతులు పెంటల నారాయణ, మెండల కనకయ్య, నాంపల్లి, యుగంధర్‌రెడ్డి తదితరులు కేంద్ర మంత్రి సంజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులు రోడ్ల పైన వరి ధాన్యం వేయరాదు



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం నుండి ధర్మోర,లోకేశ్వరం నుండి దేగం వైపు వెళ్లే రోడ్డు పైన ఆ ప్రాంతాలలోని రైతులందరూ రోడ్లపైన మక్కలు,సోయబీన్స్,వడ్లు ఇతర పంటలకు సంబంధించినవి పోయడం వాటి చుట్టూ రాళ్ళను పేర్చడం,మిగిలిపోయిన చెత్తను రోడ్ల పైన వదిలేయగడం లేదా ఆ చెత్తకు నిప్పు పెట్టడం అదేవిధంగా రాత్రి సమయాల్లో కుప్పల పైన నల్లటి కవర్లను కప్పడం వల్ల రోడ్డు పైన వేళ్లే వాహన దారులకి రోడ్డు ప్రమాధాలు జరిగి గాయాలు అవడం,చనిపోవడం జరుగుతుంది.కాబట్టి రైతులందరూ పంటలను రోడ్లపైన పోయడం అనేది మోటార్ వాహనాల చట్టం ప్రకారం నేరం కావున రోడ్డు ప్రమాదాల జరుగుతే ఆ రోడ్డు ప్రమాదానికి కారణమైన రైతుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది ఇట్టి విషయం పై రైతులందరికీ అవగాహన చేసిన అశోక్ కుమార్ ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత పట్టభద్రుల ఎంఎల్‌సి ఓటర్ రిజిస్ట్రేషన్ సెంటర్ ప్రారంభం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలో ఉచిత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆన్‌లైన్ ఓటర్ రిజిస్ట్రేషన్ సెంటర్ విన్నర్ పబ్లికేషన్స్ సలహాదారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ సహకారంతో పట్టభద్రులను చైతన్య వరుస్తూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలనే ఉద్దేశంతో,ఉచిత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ రిజిస్ట్రేషన్ సెంటర్ ను ఖానాపూర్ లారి అడ్డా ప్రాంతంలో ఉన్న మహతి ఇంటర్నెట్,ఆన్లైన్ సెంటర్లో ఈరోజు ప్రారంభించడం జరిగింది. 2021 నాటికి డిగ్రీ పూర్తయిన వారు డిగ్రీ సర్టిఫికెట్,పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఆధార్ కార్డ్ ఓటర్ ఐడి వివరాలు తీసుకొని ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయబడును. ఇతర వివరాలకు 9618532571 నెంబర్‌ని సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు సిలివేరి వేణుగోపాల్, గాంధారి నరేంద్రనాథ్, విజేందర్, శశిధర్, ఆన్లైన్ సెంటర్ నిర్వాహకులు భూమన్న ఖానాపూర్ పట్టబద్రులు పాల్గొన్నరు. ఓటరు నమోదు చివరి తేదీ నవంబర్ 6వరకు ఈ సదుపాయం ఉంటుంది కావున పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## బైంసా బార్‌కౌన్సిల్ ఓటరు జాబితా నమోదు

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని బార్ కౌన్సిల్ అదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎన్నికలలో భాగంగా బైంసా బార్ కౌన్సిల్‌లోని న్యాయవాదులను కలిసి ఎన్నికల ఓటరు జాబితలో పేరు నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ పట్టభద్రుల ఎన్నికల పట్టణ ఇన్‌చార్జి కపిల్ సిందే సహ ఇంచార్జి బండారి దిలిప్ పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం/నర్సాపూర్ జి :** ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని డిపిఒ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం నర్సాపూర్ జి మండలంలోని గొల్లమాడ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్న ప్రజలకు పరిసరాలు వ్యక్తిగత, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, ఆపరేటర్ చందులాల్ కారోబారి బర్లలణ్, ఆశవర్కర్ ప్రతిభ, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి గ్రామ ప్రజలు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన

**ప్రజాపక్షం/కోనరావుపేట :** రాజన్న సిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కొనరావుపేట మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళాప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పాట, మాట ద్వారా చక్కని కళాప్రదర్శన ఇచ్చారు. సాంస్కృతిక సారథి వేములవాడ టీంలీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర, శ్రీలత, అనుముల శిరీష, పాల్గొన్నారు.

# 'అవినీతిని కప్పిపుచ్చుకోడానికే నిరసనదీక్షలు'



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** సిరిపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు తాము చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరిపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలోనే పాలకవర్గం చేసిన అవినీతిపై అప్పటి డిసిఓ సత్యనారాయణ విచారణ చేపట్టి అప్పటి సిఇఒ చేసిన అక్రమాలపై సర్‌చార్జీ నోటీసులు ఇచ్చి విధుల నుండి తొలగించారని, అదేవిధంగా పాలకవర్గం అవినీతికి పాల్పడినట్లు సర్‌చార్జి ఇచ్చి రికవరీ చేయాలని నోటీసులు ఇవ్వడంతో తప్పులను కప్పిపుచ్చుకోవడానికి నిరాహార దీక్షలు చేపట్టారని అన్నారు. తప్పు చేసినవారు ఎంతటివారైనా సొమ్మును రికవరీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతోనే ప్రస్తుత డిసిఒ నోటీసులు జారీ చేశారని, సమాధానం చెప్పలేక దొంగ దీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులను తప్పుదోవ పట్టించడానికి చేపట్టిన ఇలాంటి డ్రామాలు ఆపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్లేటి అంజన్న, గడ్డం శ్రీధర్ రెడ్డి, సోమ నాగార్జున్ రెడ్డి, నల్ల శ్రీనివాస్, మిల్కా నవీన్ రెడ్డి, మాధవరెడ్డి, రాజు, రాజేందర్, సంతోష్ రాజు నాయక్, మహేందర్, రాజు, గౌతం, గంగాధర్ ఉన్నారు.

# ఖానాపూర్‌లో మహా అన్నదానం



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, ముత్తారం, కేసనపల్లి గ్రామాలతోపాటు తదితర గ్రామాల్లో కొలువైన దుర్గాదేవి అమ్మవార్లు మంగళవారం మహా లక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ దుర్గమ్మని దర్శించుకునేందుకు తెల్లవారు జామున నుంచే భక్తులు బారులుదీరారు. మహాలక్ష్మి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమం మండలంలోని అడివి శ్రీరాంపూర్ గ్రామంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవార్ల మందిరం వద్ద అన్నదాన కార్యక్రమం కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గీతారాణి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ దుర్గాదేవి దివ్య ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ తల్లిని కోరుకున్నట్లు అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో మంత్రి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, అనేక సంక్షేమ పథకాలు ప్రతి గ్రామానికి అందుతాయని అన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మహా అన్నదానం**

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలోని కొమురాం భీమ్ చౌరస్తా లో డబుల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద మంగళవారం రోజున దుర్గాదేవి శ్రీ మహాలక్ష్మి అవతారంలో పూజలందుకుంది. అమ్మవారి పూజ, మహా అన్నదాన కార్యక్రమం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఖానాపూ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం. ఈ కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మంత్ర రాజం సురేష్,సభ్యులు మహాజన్ జితేందర్, డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హర్యానాలో బిజెపి మూడోసారి విజయం

### బిజెపి రాష్ట్ర నాయకుడు రావుల రాంనాథ్ హర్షం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** హర్యానా జమ్ము కాశ్మీర్ ఎన్నికల ఫలితాలలో బిజెపి అనుకున్నదానికంటే ఊహించని ఫలితాలు సాధించడాన్ని బిజెపి రాష్ట్ర నాయకుడు రావుల రాంనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉత్కంఠ భరింతంగా సాగిన ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలలో బిజెపి రెండు రాష్ట్రాల్లో ఓటమి పాలవుతుందని అన్ని ఎగ్జిట్ ఫలితాలు చెబుతున్నప్పటికీ వాటి అంచనాలను తలకిందులు చేస్తూ హర్యానాలో మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం మోడీ గ్రాఫ్ తగ్గలేదనటానికి నిదర్శనం అని, పది సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ దాని మిత్రపక్షులు ఎన్ని వ్యతిరేక ప్రచారాలు చేసిన హర్యానాలో ప్రజలు మూడోసారి కూడా బిజెపికి పట్టం కట్టడం బిజెపి పట్ల ప్రజలతో ఉన్న అభిమానాన్ని చాటుతుంది. అదేవిధంగా ఊహించని దానికంటే ఎక్కువ స్థానాలలో దాదాపు 30 స్థానాలు గెలుపొంది బిజెపి శక్తివంతమైన పార్టీగా ఎదిగింది. కాశ్మీర్‌లో మొత్తం ముస్లిం కాన్ఫరెన్స్ టిడిపి మొదలగు ముస్లిం ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ పొత్తుపెట్టుకుని అధిక స్థానాలు గెలుపొందింది తప్ప, కాంగ్రెస్ సొంతంగా గెలిచినటువంటి రాష్ట్రం కాదు. రెండు రాష్ట్రాలలో కూడా బిజెపికి మంచి ఫలితాలే వచ్చాయి.ఈ కార్యక్రమలో బిజెపి నాయకులు డాక్టర్ నరేష్ కట్టే శ్రీనివాస్ రావు, నరసయ్య, దాసరి శ్రీనివాస్, మధుసూదన పతి రంజిత్,దాసరి రాజు, సిహెచ్.సత్యం, గండ్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ప్రజాపక్షం/సోన్ :** ఎన్‌హెచ్ 44పైన డ్రైవర్ అతివేగం, అజాగ్రత్త కారణంగా ఓ మహిళ మృతి చెందినట్లు పోలీసులు తలిపారు. సోన్ మండలంలోని పుట్ట హనుమవ్వ(48) వెల్లటూర్ నివాసి. గత కొన్ని సంవత్సరాలుగా తన చెల్లితోపాటు గంజాల్ గ్రామంలో గేదెలను మేపుతూ జీవిస్తుంది. మంగళవారం గంజాల్ గ్రామ పక్కనే గల ఎన్‌హెచ్ 44 రోడ్డు పక్కన కొద్ది దూరంలో మృతురాలు గేదెలను మేపుతూ ఉండగా ఆర్మూర్ వైపు నుంచి నిర్మల్ వెళుతున్న కారు బి.ఎన్,ఎం.హెచ్ 29 ఆర్ 3482 నంబర్ గల కారు డ్రైవర్ అతివేగంగా ఆ జాగ్రత్తగా నడిపి రోడ్డు దిగి మృతురాలికి ఢీ కొట్టడంతో బలమైన గాయాలు కాగా, నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించిందని తన కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోన్ ఏ ఎస్ఐ భూమేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో దుర్గా మండపం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ ధర్మాచార్యులు మెంగని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. నిర్వాహకులు ధర్మాచార్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలలో జరిగే కొన్ని కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలనే సదుద్దేశంతో పలు గ్రామాలలోని దేవాలయాలలో మనగుడి కార్యక్రమం ధర్మప్రచార పరిషత్ ద్వారా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు లక్ష కుంకుమార్చన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ పూజలో పాల్గొనే మహిళా భక్తులకు పూజా సామాగ్రి తీసుకొచ్చుకోవాల్సిందిగా కోరారు. ఇట్టి పూజా కార్యక్రమం కందూరి వాసు అర్చకులు కుంకుమ పూజ, కార్యక్రమం అష్టోత్తర శతనామావళితో నిర్వహిస్తారు. అలాగే 12వ తారీకు సాయంత్రం 6 గంటలకు లలితా సహస్రనామం పారాయణం విజయదశమి విశిష్టత ప్రవచనం అన్నమాచార్య కీర్తనలు ఉంటాయఅన్నారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



## మెడికల్ ఎంట్రెన్స్‌లో 8వ ర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని గాంధీచౌక్ నివాసి తాండ్ర గాయత్రి సుగుణకర్ పుత్రుడు తాండ్ర సదానంద్ ఆల్ ఇండియా మెడికల్ ఎంట్రన్స్‌లో 8వ ర్యాంక్ సాధించి తెలంగాణ గాంధీ మెడికల్ కాలేజిలో సీటు సాధించినందుకు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అలాగే తల్లిదండ్రులను కూడా సన్మానించి ఆల్ ఇండియాలో 8వ ర్యాంకు సాధించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి దేశ స్థాయిలో ర్యాంకు సాధించినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీచౌక్ కౌన్సిలర్ మేడారం అపర్ణప్రదీప్, పిఎస్సిఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, దేవకోట మాజీ చైర్మన్ ఆమెడ శ్రీధర్, గంప అనిల్, కొప్పుల శ్రీధర్ పాల్గొన్నారు.



## దుర్గామాతకు చల్మెడ ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/కోనరావుపేట :** శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంతో పాటు, నిమ్మపల్లి, మల్కపేట, గ్రామాల్లో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాల వద్ద మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నవరాత్రులు అమ్మవారికి పూజలు చేసి ఘనంగా విజయదశమి జరుపుకుంటున్న ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలందరికీ ముందస్తుగా బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమ్మవారి మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇక్కడ జిల్లా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, పలు గ్రామాల మాజీ సర్పంచులు, యూత్ నాయకులు, మండపనిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎపిఓ తీరు మార్చుకో లేదంటే చర్యలుంటాయ్



ప్రజాపక్షం / మల్లాపూర్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై 14వ సామాజిక తనిఖీల ప్రజావేదికను మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టారు. కాగా ఈ సమావేశానికి జిల్లా అదనపు పిడి మదన్ మోహన్ ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2023 24 సంవత్సరంలో గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులపై డిఆర్పీలు అధికారులకు చదివి వినిపించారు. చాలా గ్రామాలలో చేపట్టిన పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లువ కనిపించింది. ఫీల్డ్ అసిస్టెంట్ల నిర్లక్ష్య పనులకు సదరు ఏపిఓ పర్యవేక్షణ ప్రధాన కారణంగా అధికారులు గుర్తించి ఏపిఓ పనితీరు సరిగా లేదని మార్చుకోకుంటే చర్యలు ఉంటాయని జిల్లా అదనపు పీడి మదన్ మోహన్ హెచ్చరించారు. మస్టర్లపై సంతకాలు లేకుండానే కూలీలకు డబ్బులు చెల్లించడం సరికాదని, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందిని ప్రశ్నించారు. గతంలో కాకుండా ఈజీఎస్ నిబంధనలు కఠినంగా మారాయని పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ రికార్డులను సరిగా నమోదు చేసుకోవాలని నెగ్లెట్ చేస్తే సస్పెండ్ చేసేందుకు కూడా వెనుకాడబోమని ఘాటుగా హెచ్చరించారు. కంప్యూటర్ ఆపరేటర్లు ప్రతి పనిని నమోదు చేసే క్రమంలో క్షుణ్ణంగా పరిశీలించి బిల్లును చెల్లింపు చేసేలా చూడాలి తప్ప ఇష్టారీతిన సంతకాలు లేకుండా బిల్లులు చేస్తే బాగోదని అన్నారు. పనులు జరిగిన ప్రతి చోటా బోర్డులు ఏర్పాటు చేసి వర్క్ ఫైల్ అందుబాటులో ఉంచాలన్నారు. నెల రోజుల తరువాత బిల్లులు నేరుగా ట్రెజరీ ద్వారానే చెల్లింపులు జరుగుతాయని వక్రబుద్ధితో పని చేయకుండా సక్రమంగా కూలీలకు నష్టపెట్టే పనులు చేయోద్దని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. ప్రతి గ్రామంలో తప్పులు చోటు చేసుకోవడంతో విధులను మరిచి పని చేస్తున్నారా అంటూ ఏపివోను ఏపిడి ప్రశ్నించారు. ప్రతి ఏటా ప్రజా వేదిక ద్వారా తమ పొరపాట్లను తెలుసుకుంటున్న సిబ్బంది తిరిగి మరల అదే పొరపాట్లను చేస్తున్నారని, దీనంతటికి కారణం సదరు ఏపివో పనితీరేనని, రివ్యూ మీటింగ్ పెట్టి సరి చూసుకోవాలని సూచించారు. కాగా ప్రజావేదికతో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు భోజన వసతి ఏర్పాటు చేయకుండానే మమ అనిపించడం పంచాయతీ కార్యదర్శులకు కుర్చీలు కూడా వేయకుండా సదరు ఏపివో సమావేశాన్ని నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. కాగా రెండు లక్షల 17వేల 977 రూ.ల రికవరీని 23 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది నుండి రికవరీ చేపట్టినట్లు అధికారులు వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్మన్ కృష్ణారెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి చిన్నయ్య, జెవివో దేవేందర్, ఎంపిడివో జగదీష్ ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

# భూ కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలి....

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




ప్రజాపక్షం/మంథని:పెద్దపల్లి జిల్లా మంథనిలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం మంథని ఆర్డీఓ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని, అభివృద్ధి పనులకు గుర్తించిన ప్రభుత్వ భూములను సంబంధిత శాఖలకు బదలాయించాలన్నారు. మంథనిలో కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణానికి మూడు ఎకరాలు, తహశీల్దార్, ఆర్డీఓ, ఆర్అండ్బీ శాఖల కార్యాలయ భవనాల నిర్మాణాలకు రెండు ఎకరాల 21గుంటలు, కళాభారతి నిర్మాణానికి 8గుంటలు, కమ్యూనిటీ హాల్, ఆర్ అండ్బీ అథితి గృహ నిర్మాణానికి ఎకరం, విద్యుత్ సభ్ స్టేషన్ నిర్మాణానికి 30గుంటలు, అడవిసోమన్పల్లిలో సమీకృత గురుకులాల నిర్మాణానికి 25ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి సంబందిత శాఖలకు బదలాయించాలని ఆయన ఆదేశించారు. పట్టణంలో దేవాదాయ శాఖ పరిధిలో అనుకూలమైన భూములు ఉంటే వాటిని ప్రభుత్వం మార్కెట్ విలువ సదరు దేవాలయానికి చెల్లించి అభివృద్ధి పనులకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో ఆర్డీఓ హనుమానాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమాసురేష్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మనోహర్తో పాటు ఆర్అండ్బీ ఈఈ భావ్ సింగ్తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ నిందితుల అరెస్ట్



ప్రజాపక్షం/కొత్తపల్లి:జల్సాలకు అలవాటుపడి చైన్ స్నాచింగ్ చేస్తున్న దొంగల ముఠాను కరీంనగర్ రూరల్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకటరమణ వెల్లడించిన వివరాల ప్రకారం కరీంనగర్ రూరల్ మండలం ఎలబోతారం గ్రామానికి చెందిన ఎడవెల్లి దీపక్ (28), ఎడవెల్లి చందు (28), వెల్గటూర్ మండలం సంకెనపల్లి గ్రామానికి చెందిన సింహరాజు నరేష్ (23)లు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశ్యంతో దొంగతనాలకు పాల్పడ్డారు. వీరిపై కరీంనగర్లోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో 7 కేసులు నమోదయ్యాయి. కొత్తపల్లి మండలం సీతారాంపూర్ గ్రామం, కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లి, గోపాల్పూర్, నగునూర్ గ్రామాలలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్లకు పాల్పడ్డారు. కరీంనగర్ రూరల్ పోలీసులు మంగళవారం తీగలగుట్టపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో పోలీసులను చూసి నిందితులు పారిపోతుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి దొంగతనం చేసిన బంగారాన్ని , కొనుగోలు చేసిన బంగారు షాపు యజమాని సింహరాజు నరేష్ వద్ద 105.85 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకున్న కరీంనగర్ రూరల్ సిఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఏఎస్ఐ రాజయ్య, హెడ్ కానిస్టేబుల్ సలావుద్దీన్, మీసాల రమేష్, కానిస్టేబుళ్లు దయానంద్, కనకయ్య, శ్రీనులను కరీంనగర్ రూరల్ ఏసిపి అభినందించారు.

# అధికారుల తీరును నిరసిస్తూ అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాపక్షం/మల్లాపూర్ : సిరిపూర్ సొసైటీకి అటాచ్మెంట్ అయిన ఆస్తులను కాపాడాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో వారి పనితీరు నిరసిస్తూ పాలకవర్గం సభ్యులు చేపట్టిన నిరాహార ధీక్ష మంగళవారం నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ మేరకు నాలుగో రోజు ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో పాలకవర్గ సభ్యులతో కలిసి అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. జిల్లా స్థాయి అధికారులు దీక్షకు అడ్డుపడేలా తమకు నోటీసులు జారీ చేయడం సమంజసం కాదని చైర్మన్ అంజిరెడ్డి పేర్కొన్నారు. పాల్గొన్న వారిలో పెంట రవి, ప్రవీణ్, నగేష్ ఉన్నారు.

# ధాన్యం కొనుగోలుపై శిక్షణా కార్యక్రమం



ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, సన్న రకం, దొడ్డురకం ధాన్యాన్ని విడివిడిగా సంచులలో నింపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో పాక్స్ సీఈఓలు, ఐకేపీ సెంటర్ల ఇంచార్జీలు, వ్యవసాయశాఖ ఏఈఓలు, ఐకేపీ సెంటర్ ఇంచర్జీలతో, వ్యవసాయాధికారులు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులకు ధాన్యం కొనుగోళ్ళపై శిక్షణ కార్యక్రమం నినర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలుకేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతుల ధాన్యం పరిశీలించి సన్నరకం, దొడ్డురకం విడివిడిగా నింపాలన్నారు. ప్రతీ సంచిపై సెంటర్ కోడ్, జిల్లా కోడ్ వేయడం జరుగుతుందన్నారు. కొనుగోలుకేంద్రాల్లో రైతులకు తాగునీరు, టెంట్, గన్నీ బ్యాగులు తదితర ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా ప్రతీ కేంద్రంలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతీ సంచిపై యూనిక్ నెంబర్ వేయడం జరుగుతుందని, ఏదైనా ఇతర సమస్య తలెత్తితే సంబందిత ఏఓను అడగాలన్నారు. రైతుల నుండి అవసరమైన ధృవీకరణ పత్రాలు జిరాక్స్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేంధర్, డీఏఓ తిరుమల ప్రసాద్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు కృషి

ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి

ప్రజాపక్షం/వేములవాడ : తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు పై వారికీ పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతు కృషి చేస్తానని. ఈ అంశము ఇప్పటికే ప్రభుత్వం దృష్టిలో ఉందని ప్రతిపాదిత చట్టం త్వరలో వాస్తవరూపం దాల్చుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా యువ న్యాయవాదులకు 5 వేల రూపాయల గౌరవ వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. చాలా చోట్ల కోర్టులు అద్దె భవనాల్లో కొనసాగుతుందని కనీస మౌలిక సదుపాయాలు లేక న్యాయవాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పక్క భవనం కోసం తాను కృషి చేస్తానని హామీఇచ్చారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించే దిశగా చర్యలు

... జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసులలో బాధితులకు సత్వర న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్పి శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ శాసన సభ్యులు కోల లక్ష్మి షెడ్యూల్డ్ కులా అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవిలతో కలిసి జిల్లా అధికారులు, విజిలెన్స్ కమిటి ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జిల్లాలోని అట్రాసిటి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా అధికారులు, కమిటి సభ్యులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. ఆసిఫాబాద్ శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని అట్రాసిటి కేసులలో సమగ్ర విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, దుర్వినియోగం జరగకుండా కేసు వివరాలను పరిశీలించి రిజిస్టర్ చేయాలని,దళారుల ప్రమేయం లేకుండా సరైన న్యాయం బాధితులకు అందేలా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్, డివిఎహెచ్ఓ సురేష్ కుమార్, విజిలెన్స్ కమిటి సభ్యులు రేగుంట కేశవరావు, గణేష్, అశోక్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.